నిర్భయంగా ఓటు వేయాలి

కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ, సీఐలు, సీఆర్పీఎఫ్ సిబ్బంది

ఎదులాపురం, మే 7 : ఈ నెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పరిధిలో కేంద్ర, రాష్ట్ర బలగాలతో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐలు సత్యనారాయణ, అశోక్, ఫణిందర్, సీఆర్పీఎఫ్, క్యూఆర్టీ సిబ్బంది పాల్గొన్నారు.

● అప్పడాలు వేస్తా.. ఓట్లు పట్టేస్తా

కప్పర్లలో అప్పడాలు వేస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాంసి, మే 7 : ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు మద్దతుగా తాంసి మండలం కప్పర్ల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు అప్పడాలు వేస్తూ ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మహేందర్, వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, వెంక రమణ, రాళ్ల బండి భాస్కర్, చంద్రయ్య, శంకర్, ఉత్తమ్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

బోథ్ : ర్యాలీ తీస్తున్న అధికారి వెంకటేశ్వర్లు

బోథ్, మే 7: భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా యువజన స్వీప్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఓటరు చైతన్య ర్యాలీ తీశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుభాష్ చంద్ర, సీఐ రమేష్, ఎస్ఐ రాము, ఎంపీడీవో రమేష్, ఎంపీవో మహేందర్ రెడ్డి, ఈవో అంజయ్య, ఏపీఎం మాధవ్, మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

నిర్మల్ అర్బన్, మే 7 : పార్లమెంట్ ఎన్నికల్లో 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జనజాగరణ నిర్వాహకుడు మూట గణేశ్ అన్నారు. మంగళవారం నిర్మల్‌లోని శాంతినగర్ కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంగారి శ్రీనివాస్, సాయన్న, హర్షిత్, కార్తికేయ పాల్గొన్నారు.

100 రోజుల పని చేయాలి

ఇచ్చోడ, మే 7 : ఉపాధి హామీలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ 100 రోజులు పని చేయాలని డీఆర్డీవో సాయన్న అన్నారు. మంగళవారం సిరిచెల్మ గ్రామ పంచాయతీ చెరువులో చేపట్టిన పూడికతీత పనులను పరిశీలించారు. అనంతరం నర్సాపూర్ గ్రామ పంచాయతీలో సీసీటీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు పెరుగుతున్నందున ఉదయం, సాయంత్రం సమయంలో పనులు చేయాలన్నారు. అందరూ కొలతల ప్రకారం పనులు చేసి రూ.300 తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏపీవో నరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్లు భోజన్న, జ్ఞానేశ్వర్, కూలీలు ఉన్నారు.

గొర్రెల మందపై వీధి కుక్కల దాడి

సోన్, మే 7: సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో గంగమల్లుకు చెందిన గొర్రెల మందపై వీధి కుక్కలు దాడి చేయడంతో ఆరు జీవాలు మృత్యువాతపడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న పశు వైద్యాధికారి మహేశ్ పంచనామా నిర్వహించారు.

ఒకరి ఆత్మహత్య

కోకటి గంగయ్య (ఫైల్)

భీంపూర్, మే 7 : భీంపూర్ మండలం పిప్పల్‌కోటి గ్రామానికి చెందిన కోకటి గంగయ్య (53) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. గంగయ్య గ్రామంలో ఆదర్శరైతుగా ఉన్నాడు. కొన్నేళ్లుగా మద్యానికి బానిసై కిడ్నీలు చెడిపోయాయి. నిరంతరం డయాలసిస్ చేయించుకోవటంలో విరక్తి చెందాడు. ఈ క్రమంలో శనివారం ఆదిలాబాద్‌కు వచ్చి అక్కడ రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఆటోస్టాండు వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. ఆటో డ్రైవర్లు 108కు ఫోన్ చేసి రిమ్స్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. గంగయ్యకు భార్య రుకుంబాయి, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆదిలాబాద్ వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

నగదు పట్టివేత

భైంసాటౌన్, మే 7 : లింగా గ్రామం వద్ద మంగళవారం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో రూ.2 లక్షల 77 వేలు స్వాధీనం చేసుకున్నారు. అటుగా ద్విచక్రవాహనాలపై వెళ్తున్న ముగ్గురి నుంచి నిబంధనలకు మించి నగదు ఉండడంతో స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

ఎక్సైజ్ సూపరింటెండ్‌కు సన్మానం

నిర్మల్ అర్బన్, మే 7:నిర్మల్ జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎండీ అబ్దుల్ రజాక్‌ను కలెక్టరేట్‌లోని ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గీత పారిశ్రామిక సంఘం నాయకులు లింగాగౌడ్, మోకు దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్, జాతీయ అధ్యక్షుడు రాజాగౌడ్ పాల్గొన్నారు.

వలలో చిక్కుకొని ఒకరి మృతి

భైంసాటౌన్, మే 7 : చేపల వేటకు వెళ్లిన ఓ వ్యక్తికి ప్రమాదవశాత్తు వల శరీరానికి చుట్టుకోవడంతో మృతి చెందాడు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ వివరాల ప్రకారం.. కుభీర్ మండలం పాంగ్రా గ్రామానికి చెందిన ఉట్నూర్ దత్తాత్రి(46) వృత్తి రీత్యా చేపలు పట్టేవాడు. ఈ నెల 5వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు చేపల వేటకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు. ఆ రోజు సాయంత్రం 6 గంటలకు కుటుంబీకులు దత్తాత్రికి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ వచ్చింది. అప్పటి నుంచి చుట్టుపక్కల గ్రామాల్లో వెతకగా ఆచూకీ లభించలేదు. మంగళవారం లింగా గ్రామం వద్ద చేపల వేటకు వెళ్లిన తోకల శంకర్‌కు నీటిలో తేలియాడుతున్న శవం కనిపించగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. చేపల వల శరీరానికి చుట్టుకోవడంతో నీటిలో మునిగి మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గుడిహత్నూర్: శాంతాపూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తాంసి: ఖోడద్‌లో కారు గుర్తుకు ఓటేయాలని కోరుతున్న బీఆర్ఎస్ నాయకులు

ఉట్నూర్ రూరల్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్

భీంపూర్ : అందర్‌బంద్‌లో

కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి

- మాజీమంత్రి జోగు రామన్న
- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతుగా పార్టీ శ్రేణులు ప్రచారం

బోథ్ : మహిళలతో మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

జైనథ్ : మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

జైనథ్, మే 7 : కాంగ్రెస్, బీజేపీలు చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దని, వారిని ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని మాజీమంత్రి, బీఆర్ఎస్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న అన్నారు. మంగళవారం మండలంలోని భోరజ్, సిర్సన్న, రాంపూర్, కోరట, గిమ్మ, పూసాయి, పిప్పర్‌వాడ, పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందే ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విస్మరించిందన్నారు. పదేండ్లలో కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రజలకు చేసిందేమి లేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్, మాజీ ఎంపీపీ లింగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యాసం నర్సింగ్‌రావ్, నాయకులు ఊశన్న, భోజన్న, మహేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, కేశవ్, మహేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

జుటాకోర్ కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలి

బోథ్, మే 7 : నిర్మల్‌లో జరిగిన కాంగ్రెస్ సభలో రాహుల్ గాంధీ మహిళలకు రూ.2500 ఇస్తున్నామని చెప్పారని, అబద్ధాలు చెబుతున్న జుటాకోర్ కాంగ్రెస్ పార్టీకి మహిళలు గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. మంగళవారం మండలంలోని ధన్నూర్, కౌట గ్రామాల్లో గడపగడపకూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాంతాపూర్, ఉమ్రి(బీ) గ్రామాల్లో..

గుడిహత్నూర్, మే 7 : శాంతాపూర్, ఉమ్రి(బీ) గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గడపగడపకూ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ కెంద్రే న్యాను, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తిరుమల్‌గౌడ్, నాయకులు సోంబాయి, జాదవ్ రమేశ్, నారాయణ, వెంకట్‌రావ్. గజానంద్ గిత్తే, కాడె నర్సింగ్, బేరదేవన్న, సంతోష్‌గౌడ్, పాటిల్ రాందాస్, జాదవ్ భీంరావ్, మాధవ్ తెలంగె, వెంకట్‌రావ్,భూమన్న, సదానంద్, శ్రీనివాస్ గౌడ్, గోకుల్, గంగన్న పాల్గొన్నారు.

ఖోడద్ గ్రామంలో..

తాంసి(తలమడుగు), మే 7 : తలమడుగు మండలం ఖోడద్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులతో కలిసి మాజీ సర్పంచ్ ఆనంద్‌రావ్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాగి రాంకిషన్, రవికాంత్ యాదవ్, ఆనంద్, అభిరాంరెడ్డి, సుదర్శన్ రెడ్డి, నారాయణ, స్వామి పాల్గొన్నారు.

రాంనగర్ గ్రామంలో..

ఉట్నూర్ రూరల్, మే 7: రాంనగర్ గ్రామంలో బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేసి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు కోరారు. అదేవిధంగా కొమ్ముగూడ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ సలీమొద్దీన్ నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సీతారాం, రామగిరి వాసు, బాబా శ్యాం, సౌకత్‌అలీ, సుమన్, దావుల రమేశ్, అన్వేశ్, దినేశ్, ప్రదీప్, రాజు పాల్గొన్నారు.

నార్నూర్ మండలంలో..

నార్నూర్, మే 7 : మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ సురేశ్, సర్పంచ్‌ల సంఘం మాజీ మండలాధ్యక్షుడు ఉర్వేత రూప్‌దేవ్, మండలాధ్యక్షుడు మెస్రం హన్మంత్‌రావ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసీం, మాజీ ఎంపీటీసీ రాథోడ్ రమేశ్, తెలంగాణ ఆదర్శ పాఠశాల చైర్మన్ రాథోడ్ సుభాష్, మెస్రం మానిక్‌రావ్, మాజీ సర్పంచ్ కనక ప్రభాకర్, రాథోడ్ శివాజీ పాల్గొన్నారు.

అందర్‌బంద్ గ్రామంలో..

భీంపూర్, మే 7 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కుకు మద్దతుగా అందర్‌బంద్ గ్రామంలో భీంపూర్ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ మేకల నాగయ్య, నాయకులు బాదర్, అనిల్, ముకుంద సంతోష్, సుభాష్,, నితిన్, లింబాజీ, రవీందర్ పాల్గొన్నారు.

మండుటెండల్లో యశ్వంత్ మహారాజ్ ప్రచారం

భీంపూర్, మే 7 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపు కోసం ఇంద్రవెల్లి మండలానికి చెందిన యశ్వంత్ మహారాజ్ ఎండను లెక్క చేయకుండా అందర్‌బంద్‌లో పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఖానాపూర్ మండలంలో..

ఖానాపూర్ రూరల్, మే 7: మండలంలోని తర్లపాడు, పాత ఎల్లాపూర్ గ్రామాల్లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ నాయకులతో కలిసి ఉపాధి కూలీలు పని చేస్తున్న ప్రదేశానికి వెళ్లి కారు గుర్తుకు ఓటేయాలని ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోహిద్, పుప్పాల గజేందర్, మహేందర్, పెద్ది నర్సయ్య, బీరయ్య, పెద్ది మల్లేశ్, నగేశ్, రాజగంగన్న, పడిగెల రాజశేఖర్ పాల్గొన్నారు.

భైంసాలో..

భైంసా, మే 7 : ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు విజయాన్ని కాంక్షిస్తూ పట్టణంలోని పలు ఏరియాల్లో నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, ముథోల్ అసెంబ్లీ సమన్వయ కమిటీ సభ్యులు డా. పీ రమాదేవి, లోలం శ్యాంసుందర్, విలాస్ గాదేవార్, డా. కిరణ్ కొమ్రేవార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కుంటాల, మే 7 : ఓలా అనుబంధ గ్రామమైన రాజాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ పడకంటి దత్తు, మండల జాగృతి అధ్యక్షుడు బోగ లక్ష్మణ్, సంతోష్ మహారాజ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మందపల్లిలో..

పెంబి, మే 7: మందపల్లి గ్రామంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, నాయకులు ఉపాధి హామీ పని ప్రదేశంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగారెడ్డి, మాజీ సర్పంచ్‌లు పూర్ణచందర్ గౌడ్, సుధాకర్, నాయకులు గాండ్ల శంకర్, సుతారి మహేందర్, విలాస్, రమేశ్, కౌట నరేందర్ పాల్గొన్నారు.

ఖానాపూర్ రూరల్ :తర్లపాడులో కూలీలతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్

భైంసా : కరపత్రాలు అందజేస్తూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కుంటాల : కల్లూరులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెంబి: మందపల్లిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మహనీయుల సేవలు మరువలేనివి

పోస్టర్ విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జుపటేల్

ఉట్నూర్, మే 7: మహనీయుల సేవలు మరువలేనివని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జుపటేల్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ నెల 14వ తేదీన ఉమ్రి గ్రామంలో నిర్వహించే గౌతమ్ బుద్ధుడు, అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో బహుజన సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు పోరాడుదాం

ఎదులాపురం, మే 7 : కార్మిక చట్టాల పునరుద్ధరణ, హక్కుల సాధన కోసం పోరాడుదామని సీఐటీయూ అఖిల భారత కోశాధికారి సాయిబాబు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయం నుంచి మేడే వారోత్సవాల ముగింపు ర్యాలీని టీఎన్జీవోస్ భవనం వరకు నిర్వహించారు. అనంతరం టీఎన్జీవోస్ భవనంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం మౌలిక సూత్రాలపైన దాడి చేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాదం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బీజేపీని ఓడించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, కోశాధికారి సునీత, ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేశ్, లింగాల చిన్నన్న, నైతం శోభ, వెంకటమ్మ, సహాయ కార్యదర్శులు సుజాత, జితేందర్, అగ్గిమల్ల స్వామి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

ఎదులాపురం, మే 7 : ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా కన్వీనర్ తుల్జపూరే శోభతాయి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వెంటనే ఎస్సీ ఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటు చేసి దానికి చైర్మన్‌గా బైరి వెంకటేశంను నియమించాలన్నారు. సమావేశంలో సమితి సభ్యులు శోభ, బేబితాయి, కమల,లలిత పాల్గొన్నారు.

అధిక కేసుల పరిష్కారానికి కృషి చేద్దాం

ఎదులాపురం, మే 7 : జాతీయ లోక్ అదాలత్‌లో అధిక కేసుల పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేద్దామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు సూచించారు. జూన్ 8వ తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ పురస్కరించుకొని మంగళవారం జిల్లా కోర్టు హాల్‌లో న్యాయవాదులు, బీమా సంస్థల ప్రతినిధులు, బ్యాంకర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా కక్షిదారుల పరస్పర అంగీకారంతో సత్వర న్యాయం అందించడానికి కృషి చేయాలని సూచించారు. లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో న్యాయమూర్తులు మంజుల సూర్యవార్, దుర్గారాణి, ఇన్‌చార్జి డీఎల్ఎస్ఏ కార్యదర్శి ప్రమీలాజైన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేశ్, వివిధ బీమా సంస్థల ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు, బ్యాంకర్లు, న్యాయవాదులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

దిలావర్‌పూర్, మే 7 : దిలావర్‌పూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఖదీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం బీఆర్ఎస్ నిర్మల్ నియోజక వర్గ సమన్వయ సభ్యుడు రాంకిషన్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు డాక్టర్ సుభాష్‌రావు, బీఆర్ఎస్ మండల నాయకులు చిన్నరెడ్డి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు అన్వర్‌ఖాన్, నాయకులు జాన్ సత్య, అశోక్, అలీం ఉన్నారు.

కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ప్రచారం

ఉట్నూర్‌రూరల్ : ప్రచారం చేస్తున్న ఆత్రం సుగుణ

ఉట్నూర్ రూరల్, మే 7 : శ్యాంనాయక్ తండా గ్రామంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కరపత్రాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు జాదవ్ రాజేశ్, మాజీ సర్పంచ్ ధర్మానాయక్ పాల్గొన్నారు.

నార్నూర్, మే 7 : మండలంలోని గుంజాల, ముక్తాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ ప్రచారం నిర్వహించారు. పదేళ్లల్లో బీజేపీ దోపిడీ పాలనను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు లోకండే దేవ్‌రావ్, మాజీ జడ్పీటీసీ హేమలత(బ్రిజ్జిలాల్, నాయకులు నర్సింగ్‌మోరే, నాగోరావ్, మహేందర్, శ్యాసుందర్, దేవీదాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం

సోన్, మే 7: నిర్మల్ మండలం మేడిపెల్లి, న్యూపోచంపాడ్, భాగ్యనగర్ గ్రామాల్లో ఎంపీపీ రామేశ్వర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వేణుగోపాల్, ఎంపీటీసీ విలాస్, సర్పంచ్‌లు పద్మాకర్, భూమయ్య, భూమేశ్, సాయన్న, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ రాజారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

సోన్‌లో కార్యకర్తల సమావేశం

సోన్: మాట్లాడుతున్న అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి

సోన్, మే 7: మండల కేంద్రంలోని బ్రహ్మణ సంఘ భవనంలో మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకెళ్లాలి

నార్నూర్, మే 7 : మహనీయల స్ఫూర్తితో ముందుకెళ్లాలని నార్నూర్ సహకార సంఘం చైర్మన్ సురేశ్ అన్నారు. మంగళవారం బొప్పాపూర్ గ్రామంలోని బుద్ధవిహార్‌లో ప్రియదాశ్ రాజా సామ్రాట్ అశోక విగ్రహాన్ని ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులను కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కనక సేవంతప్రభాకర్, నార్నూర్ ఎంపీటీసీ పరమేశ్వర్, శ్రీరంగ్, హన్మంత్‌రావ్, సయ్యద్‌ఖాసీం, రూప్‌దేవ్, జాదవ్ రెడ్డినాయక్, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

ఇచ్చోడ, మే 7 : దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన అన్నారు. మంగళవారం ఇచ్చోడ, నర్సాపూర్ పీహెచ్‌సీలో వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దవాఖానకు వచ్చే రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. గర్భిణులకు నెలనెల పరీక్షలు చేశారు. సమావేశంలో డాక్టర్ సాగర్, ఎంవో డాక్టర్ కిరణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగం

కుంటాల, మే 7 : లోక్‌సభ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అవకాశం కల్పించింది. భైంసాలోని ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం కుంటాల మండల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

నిర్మల్ అర్బన్, మే 7 : నిర్మల్‌లోని ఆర్డీవో కార్యాలయంలో నీటి పారుదల శాఖ ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలి

భైంసా, మే 7 : కాంగ్రెస్ పార్టీని అణగదొక్కాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్ మాదిగ అన్నారు. మంగళవారం భైంసాలోని ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల్లో పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, వరంగల్ ఎస్సీ రిజర్వుడ్ స్థానాలైనప్పటికి కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగలకు అన్యాయం చేశారన్నారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాదిగలకు ఎలా ఓట్లు అడుగుతారో ఆత్మవిమర్శన చేసుకోవాలన్నారు. వర్గీకరణ చేస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో, దేశంలో అధికారంలో ఉన్నప్పటికి వర్గీకరణ చేయలేదన్నారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి నందకుమార్, నాయకులు తుకారాం, కత్తిబాబు, సాయిచరణ్, గంగాధర్ పాల్గొన్నారు.

ఇంద్రాదేవి ఆలయంలో ఆదివాసీల పూజలు

ఇంద్రవెల్లి, మే 7: మండలంలోని ఇంద్రాదేవి ఆలయంలో ఆదివాసులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం మండలంతో పాటు ఉట్నూర్, గూడిహత్నూర్, నార్నూర్, ఆదిలాబాద్ మండలంలోని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసులు ఇంద్రాదేవి ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ మహారాజ్ చాహకటి సూర్యరావ్, ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

అసమానతలు తీవ్రంగా పెరిగాయి

కుంటాల, మే 7 : లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, సమానత్వం కోసం కృషి చేద్దామని భారత్ జోడో అభియాన్ నాయకుడు కొండల్ రెడ్డి అన్నారు. పదేళ్లలో మోదీ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందో ప్రశ్నించాలని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీపీఐ నాయకులు ఎస్ఎన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకుడు వెంకటేశ్, పోశెట్టి, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి రామ్‌లక్ష్మణ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు

ఇచ్చోడ : ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఇచ్చోడ(సిరికొండ), మే 7 : ఎన్నికల సమయంలో మాయ మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దని బీజేపీ సిరికొండ మండలాధ్యక్షుడు బోయిన్‌వాడ్ అమోల్ అన్నారు. మంగళవారం సిరికొండ మండలంలోని వాయిపేట్, ఫకీర్‌నాయక్ తండా, కుంటగూడ, పాలవాగు, కొండాపూర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నగేశ్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అమృత్ రావ్, కోఆప్షన్ సభ్యుడు మాణిక్‌రావ్, నాయకులు రమేశ్, మారుతి, గంగాధర్, ప్రహ్లాద్, విలాస్, కృష్ణ, గణేశ్ పాల్గొన్నారు.

బోథ్, మే 7: బోథ్ మండలంలోని నిగిని, కంటేగాం, బాబెర గ్రామాల్లో బీజేపీ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు బోరే రవీందర్, మాజీ మండలాధ్యక్షుడు సుభాష్ సూర్య, పీఏసీఎస్ చైర్మన్ పదం ప్రశాంత్, తుకారాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉట్నూర్: మాట్లాడుతున్న గోడం నగేశ్

ఉట్నూర్, మే 7: పాత ఉట్నూర్‌లో బీజేపీ ఎంపీ అభ్యర్థి నగేశ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్, మాజీ జడ్పీటీసీ జగ్జీవన్‌రావ్, వైస్ ఎంపీపీ బాలాజీ, నాయకులు రమేశ్, సుమన్‌బాయి, శేఖర్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జీ), మే 7 : టెంబుర్ణి గ్రామంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కూనింటి అంజు కుమార్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ రాజేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, మండలాధ్యక్షుడు అర్జున్, శ్రీకాంత్ రెడ్డి, శంకర్, నరేశ్, రమేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కుంటాల, మే 7: మండలంలోని లింబా (బీ)లో ఉపాధి హామీ కూలీలతో లింబా (కే), విట్టాపూర్‌లో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు గుద్దేటి నర్సయ్య, ఎంపీటీసీ రవి, ప్రధాన కార్యదర్శి సూర్యవంశీ సాయి, వెంకన్న, అశోక్, దత్తు పటేల్, పవన్, నరేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



నర్సాపూర్(జీ): టెంబుర్ణి గ్రామంలో ..

పీహెచ్‌సీ తనిఖీ

బోథ్, మే 7 : సోనాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా ఫార్మసీ సూపర్‌వైజర్ అహిమాదుల్లాఖాన్ తనిఖీ చేశారు. పీహెచ్‌సీలోని ఫార్మసీ స్టోర్‌ను సందర్శించి మందుల నాణ్యత, రికార్డులతో పాటు నిల్వ ఉంచే విధానాన్ని పరిశీలించారు. ఫార్మాసిస్టుకు తగు సూచనలు చేశారు. ఆయన వెంట వైద్యాధికారి నవీన్ రెడ్డి, ఫార్మాసిస్ట్ మనోహర్ ఉన్నారు.